## నూతన ఆర్టీసీ సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:**

కల్వకుర్తి నుండి గట్టుప్పలపల్లి రాంపూర్ మీదుగా తలకొండపల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం జెండా ఊపి ప్రారంభించారు అనంతరం బస్టాండ్ ఆవరణ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ఆర్టీసీ బస్సులు నడిపి స్థానిక నాయకుల్లో ఉత్సాహంనింపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామీణ ప్రాంతాలవారికీ రవాణా సౌకర్యం కల్పించేందుకు తగిన కృషిచేస్తామని ఆయన అన్నారు. పల్లెకు ఆర్టీసీ బస్సులునడిపి ప్రజల సంక్షేమదిశగా ముందుకు సాగుతామని అన్నారు. సంక్షేమపథకాలను ప్రజలందరికీ చేరవేసే బాధ్యత ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ ఠాగూర్, బాలాజీసింగ్, శ్రీనివాస్‌గౌడ్, యాట నరసింహ, డోకూరి ప్రభాకర్‌రెడ్డి, రేణురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, బోల్ల యాదగిరి, మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలి

-అసిస్టెంట్ కలెక్టర్

**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికాగుప్తా ఆదేశించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఏదులాబాద్, ఘణాపూర్ ఫకీర్‌టెక్యాలో గురువారం ఆమె పర్యటించారు. ఏదులాబాద్‌లో ఎసిఎల్‌బి రాధిక అంగన్‌వాడీకేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి నిర్వహణపై ఆరాతీశారు. విద్యార్థులకు పాఠశాలలో సరైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన భోజనం అందించాలని ఆమె సూచించారు. ఫకీర్‌టెక్యాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం ఎంత అవుతుందని, పనులు వేగవంతం చేసేందుకు సూచనలు చేశారు. పేదలు ఇళ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయించేలా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికారి కవితయాదవ్, హౌసింగ్, ఇంజనీరింగ్, పారిశుధ్య అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చీర్యాలలో ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా

**కీసర, జూన్ 19, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపల్‌పరిధిలోని చీర్యాలగ్రామంలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. అనంతరం అహ్మద్ గూడలోని 4వ వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, డిఈఈలు బాలమురళి, భగవంత్‌రావు, చీర్యాల పంచాయతీ కార్యదర్శి నారాయణగౌడ్‌లు పాల్గొన్నారు.

## మేడ్చల్ రైతులపై ఎందుకు ఇంత చిన్నచూపు



రైతులకు రైతుభరోసా ఇవ్వాలని ఆందోళన చేస్తున్న కీసర రైతులు

**కీసర, జూన్ 19, ప్రభాతవార్త:**

మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్, ఘట్‌కేసర్, కీసర, శామీర్‌పేట్ మండలాలలోని వేలాది మంది రైతులు ఇప్పటివరకు రైతుభరోసా పొందలేదని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం కీసర అంబేద్కర్‌చౌరస్తా వద్ద ప్లకార్డులతో ఆందోళనచేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండల రైతులకు నిధులు విడుదలచేస్తూ మిగతామండలాలను విస్మరించడం ఏమిటని రైతులు ప్రశ్నించారు. నియోజకవర్గ రైతులపై సిఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు ఇంతవివక్ష, మేం ఏమి తప్పు చేశామని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పూర్తి నియోజకవర్గాన్ని విడిచిపెట్టి ఒకేమండలానికి మాత్రమే పథకం వర్తింపజేయడం తీవ్ర అసహనం కలిగిస్తోందని అన్నారు. మేం కూడా తెలంగాణ రైతులమే మాకూ హక్కులు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము కూడా ఓటు వేశామనే విషయం మరువద్దు అన్నారు. రైతులను పట్టించుకోకపోతే మేం నిశ్శబ్దంగా ఉండమన్నారు. ఇది మొదటిహెచ్చరిక మాత్రమేనని పథకం అందేవరకు పోరాటం ఆగదన్నారు. ఆందోళన కార్యక్రమంలో కీసర రైతువేదిక నాయకులు రామిడి సంతోష్‌రెడ్డి, చర్లపల్లి బలవంత్ రెడ్డి, ముద్దం శివ, మల్లేష్, సుంకరి క్రిష్ణారెడ్డి, రామిడి ప్రతాప్‌రెడ్డి, రామిడి నర్సింహ్మారెడ్డి, చెట్టి మధుయాదవ్, కరెంట్ బాల్‌రెడ్డి, రామిడి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన ఆర్‌టిఏ మెంబర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త:**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్‌ఫోర్టు అథారిటీ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్‌ను ఛాంబర్‌లో కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. దీనిలో ఆయనతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలు తోటకూర వజ్రేశ్‌యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, బండి రమేశ్, కొలను హనుమంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జడ్పి మాజీ చైర్మెన్ ఎం.శరతచంద్రారెడ్డి, టిపిసిసి మాజీ జిఎస్ భూపతిరెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ మనుచౌదరిని కలిసి అభినందనలు తెలిపిన ఆర్‌టిఏమెంబర్ బి.జైపాల్‌రెడ్డి, నాయకులు

## రైతుభరోసా నిధులు అందించాలంటూ కలెక్టర్‌కు వినతి

-జిల్లాలో మూడుచింతలపల్లి మినహా మిగతా మండలాలకు రైతుభరోసా ఇవ్వరా..?

-డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, సొసైటీ చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి



కలెక్టర్ మనుచౌదరిని కలిసి వినతిపత్రం అందజేసిన ఆర్.మధుకర్‌రెడ్డి, నాయకులు, రైతులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త:**

రాష్ట్రప్రభుత్వం రైతుభరోసాను రైతులందరికీ ఇవ్వాలని, మేడ్చల్‌జిల్లాలో కేవలం మూడు చింతలపల్లి మండలంలో కొందరికి మాత్రమే రైతుభరోసా అందినట్లు, మిగతా మండలాల వారికి రైతుభరోసా అందలేదని ప్రభుత్వదృష్టికి తీసుకవెళ్లాలని మేడ్చల్‌జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని పలువురు సొసైటీ చైర్మన్లు ఆర్.మధుకర్‌రెడ్డి, పలువురు రైతునాయకులు కలిసి విన్న వించారు. గురువారం మేడ్చల్‌జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్‌లో కలిసి రైతుభరోసా ఎంసిపల్లి మండలం తప్ప మిగతా మండలాల వారికి అందలేదని డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, బౌరంపేట్ చైర్మన్ బాల్‌రెడ్డి, కీసర, డబిల్‌పూర్ చైర్మన్లు, పలువురు రైతు నాయకులు కలిసి కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో 6గ్రామీణ మండలాలు, 5పట్టణ మండలాలు ఉన్నట్లు, సుమారు 45,067ఎకరాల విస్తీర్ణంలో 49,727మంది రైతులు వివిధ రకాల పంటలు పండిస్తున్నారని దీనికి 27.40కోట్ల రైతుభరోసా నిధులు అందాలని, మేడ్చల్, శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్, దుండిగల్, కుత్బుల్లాపూర్, అల్వాల్, మండలాల రైతులకు ఇప్పటి వరకు రైతుభరోసా అందలేదని, పంటలు పండించినా రైతుభరోసాను ప్రభుత్వం అందించదా అంటూ ఆందోళన వ్యక్తంచేశారు. వీరికి గత సీజన్ రైతుభరోసా కూడా అందలేదని ఈప్రాంతాల రైతులకు అన్యాయం జరుగుతుందని వెంటనే ప్రభుత్వదృష్టికి తీసుకవెళ్లాలని జిల్లాకలెక్టర్‌కు వారు విన్న వించారు. ప్రభుత్వ సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళతానని కలెక్టర్ మనుచౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల నాయకులు వి.వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, ఆర్.నర్సింహ్మారెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్‌జిల్లాప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త:**

పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ స్పష్టంచేశారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ పట్టణం, మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. వికారాబాద్ పట్టణానికి చెందిన 359మంది, వికారాబాద్ మండలానికి చెందిన 254మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులు మొదలుపెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. బేస్‌మెంట్, గోడలు, శ్లాబ్ నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారులకోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది నాలుగులక్షల యాభైవేల ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్రబడ్జెట్లో 22వేల 500కోట్లు కేటాయించడం జరిగిందని, విడతలవారీగా రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 90లక్షల కుటుంబాలలో సన్నబియ్యంతో అన్నంతింటున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజాప్రభుత్వం పేదలసంక్షేమం, రైతుల అభివృద్ధికోసం అధికంగా నిధులు కేటాయిస్తుందని, ప్రజాప్రభుత్వం వచ్చిన గత 18నెలలలోనే వ్యవసాయరంగానికి లక్షకోట్లు ఖర్చు చేసిందని ఆయన గుర్తుచేశారు. పేదలకోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అమలుచేసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదని ప్రభుత్వ ఉద్యోగులు పేదలకు సేవాభావంతో పని చేయాలని సభాపతి సూచించారు. వానాకాలం పంటల సాగుకు రైతుభరోసా డబ్బులు రైతుల బ్యాంకుఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులు మంజూరు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో 60లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లు వేయించామని సభాపతి తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానికయువతకు ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతగిరిని పర్యాటకంగా వెయ్యికోట్లతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నదని, ఈప్రాజెక్టుతో యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ నున్నట్లు పేర్కొన్నారు.

ముందుగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లాగ్రామీణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల సమాఖ్యఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళాశక్తి మనదుకాణం స్టాల్‌ను జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో కలిసి సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, డిఆర్డీఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి కృష్ణయ్య, తహసీల్దార్ లక్ష్మీ నారాయణ, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌నాయక్, ఆర్టీఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల మంజూరుపత్రాలు అందజేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్

# రెవెన్యూ సదస్సులోనే భూసమస్యలు పరిష్కరించాలి

-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



రెవెన్యూ సదస్సుకు వచ్చిన రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:**

భూ సమస్యలు సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సుల్లోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామం, వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మికంగా తనిఖీచేశారు. అర్జీదారులతో మాట్లాడి, వారి సమస్యలు, స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూసమస్యల పరిష్కారవేదికలుగా రెవెన్యూసదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల వివరాలు దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారా, డిఎస్ పెండింగ్ ఉందా, మీసేవలో దరఖాస్తు చేశారా, వెరిఫై చేసారా, మీకు ఏ సమస్యలు ఉన్నా రైతు సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో తప్పని సరిగా వివరాలు నమోదుచేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లు పరిశీలించి పలుసూచనలు చేశారు. సమస్యలవారీగా అర్జీలు విభజిస్తూ, పక్కాగా రికార్డులో పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆవిషయాన్ని స్పష్టంగా అర్థమయ్యేవిధంగా తెలియజేయాలని అన్నారు. రైతు సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే రైతులతో సామరస్యంగా వ్యవహరిస్తూ వారి సమస్యలు పూర్తిగావిని దరఖాస్తులు స్వీకరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, రెవెన్యూ డివిజినల్ అధికారి వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, రెవె న్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు

-ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**వికారాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:**

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సి వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై వివిధ శాఖల అధికారులతో ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సి ఎస్టీల సమస్యలపట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన వాటాలకు అనుగుణంగా నిధులు ఖర్చుచేయాలని అధికారులకు సూచించారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌరహక్కుల దినాన్ని నిర్వహించి తహసీల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలోని సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా 3 మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఆయనతెలిపారు. మూఢనమ్మకాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై అదేవిధంగా చట్టాలు అందరికీ సమానమనే విషయాన్ని అందరిలో అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా కఠోరదీక్షతో పనిచేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాస్‌లలోకూడా వాటాలకనుగుణంగా ఎస్సీ ఎస్టీలకు అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు లక్ష్మీనారాయణ, శంకర్, రాంబాబు నాయక్‌లకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మొమెంటోలు అందజేసి సత్కరించారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కొత్తగడి రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమ స్యలున్నాయా అని ఆయన ఆరా తీశారు. వంట గది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి భోజన సదు పాయాలపై ప్రిన్సిపాల్ సాయిలత, డిఎస్సిడిఓ కమలాకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షాసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, ఎం.సుధీర్, డివిఎంసి సభ్యులు పెండ్యాల అనంతయ్య, గోవింద్‌నాయక్, దస్తప్ప, ఎస్.రాజలింగం, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## అధికారిక కార్యక్రమంలో మాజీలు, నాయకులు..



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో వేదికపై స్పీకర్‌తోపాటు ఆసీనులైన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు

**వికారాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:**

వికారాబాద్ నియోజకవర్గంలో అధికారికంగా ఏ కార్యక్రమం నిర్వహించినా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులే వేదికలపై దర్శనమిస్తున్నారు. దీంతో కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలా సభాప్రాంగణం కనిపిస్తుంది. జిల్లా స్థాయి అధికారులు సైతం ఎవరినీ కాదనలేక మొహమాటంతో గమ్మున ఊరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం అధికారికంగా నిర్వహించారు. అధికారిక కార్యక్రమం అయినప్పటికీ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ ప్రతినిధులు, పార్టీ నాయకులు వేదికపై ఆసీనులు కావడంతో పార్టీ కార్యక్రమాన్ని తలపించిందని పలువురు పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ముఖ్యఅతిథి అందజేసే సమయంలో ఆయనతో పాటు పార్టీ నాయకులు ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. దీంతో అధికారులు సైతం వెనకాల నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇకముందు జరుగబోయే అధికారిక కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రమే ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## డబ్బా గొంతులో ఇరుక్కొని చిన్నారి మృతి

**దౌల్తాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:**

జండుబామ్ డబ్బా గొంతులో ఇరుక్కొని చిన్నారి మృతిచెందిన విషాద సంఘటన దౌల్తాబాద్‌మండలంలోని ఈర్లపల్లిగ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల కథనం మేరకు..దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లికి చెందిన ముసిరప బండెప్ప తొమ్మిది నెలల కుమార్తె జ్ఞానేశ్వరి గురువారం ఆడుకుంటూ జండుబామ్ డబ్బాను గొంతులో వేసుకుంది. దీంతో చిన్నారి గొంతులో జండుబామ్ డబ్బా ఇరుక్కుపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందింది. అప్పటిదాకా తమ కళ్ళముందే ఆడుకుంటున్న చిన్నారి మృతిచెందడంతో తల్లిదండ్రులు విలపిస్తున్నారు.

## అద్దె చెల్లించలేదని కుట్టుశిక్షణకు తాళం

**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఏదులాబాద్‌లోని కుట్టుశిక్షణ కేంద్రానికి గురువారం తాళం వేయడంతో మహిళలు బయట నిలబడి నిరసన తెలిపారు. పాత గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న రైతు భవనంలో గత 4 సంవత్సరాలుగా జనహిత సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టుశిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. రైతుభవనం రైతులకు సంబంధించినదంటూ కొందరు వ్యక్తులు నిర్వాహకుల ద్వారా ప్రతినెలా అద్దె వసూలుచేస్తున్నారు. గతనెల భవనానికి అద్దె చెల్లించకపోవడంతో గురువారం ఉదయం గేటుకు తాళంవేశారు. ప్రతిరోజు ఇక్కడ కుట్టు శిక్షణ యంత్రాలు వినియోగించుకుంటూ ఉపాధి పొందుతున్న మహిళలు వచ్చి చూసేసరికి తాళం వేసి ఉండటంతో చేసేదేమి లేక బయట నిల్చుని నిరసన తెలిపారు. అధికారులు విచారణజరిపి భవనం స్వాధీనంచేసుకొని తెరిపించాలని మహిళలు కోరారు.

## విద్యాసామాగ్రిని అందజేయడం అభినందనీయం

### లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేందర్



**పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడు బంగారు నవీన్ విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయడం అభినందనీయమని లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం గొట్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలను, విద్యాసామాగ్రిని బంగారు నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేందర్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకూర్ మాట్లాడుతూ యువత ఇటువంటి సేవాకార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు తోడ్పాటును అందించాలని అన్నారు. బంగారు నవీన్‌ను ఆదర్శంగా తీసుకొని మరికొందరు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ యువతరం పౌండేషన్ ప్రధానకార్యదర్శి అరుణ్‌రాజ్,గ్రామస్థులు వెంకట్‌రాంరెడ్డి, నర్సిములు, నరేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### మాజీ సర్పంచ్ వెంకటయ్య



ప్రొసిడింగ్ పత్రాలను అందజేస్తున్న నాయకులు

**పెద్దేముల్, జూన్ 19, ప్రభాతవార్త:** సొంతింటి కళ సాకారం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ సర్పంచ్ రెగొండి వెంకటయ్య అన్నారు. తాండూరు ఎమ్మెల్యేబుయ్యాని మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పెద్దేముల్ మండలంలోని బుద్దారంలో ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసిడింగ్ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారిగా నేరవేరుస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు,రుణమాఫి, రైతుబంధు, రైతుభీమా తదితర పథకాలను అమలు చేసిందని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత ప్రయాణంఅందించిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కే దక్కిందని అన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టంచేశారు. గ్రామకమిటి అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి,కొత్తుర్ నరేందర్, తలారి గోపాల్, జగన్, వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## దేశ ప్రజల సంక్షేమం కోసం భారత్ జోడో యాత్ర

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్ జూన్ 19, ప్రభాత వార్త:** భావి భారత దేశ ప్రధానమంత్రి, భారత దేశ ప్రజల ప్రశ్నించే గొంతుక ఏఐసీసీ నేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలను ఏకం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర చేసి ప్రపంచానికి ఆదర్శంగానిలిచినవ్యక్తి రాహుల్ గాంధీ గారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ



**కొడంగల్ జూన్ 19ప్రభాతవార్త:** యువజన కాంగ్రేస్ అద్వర్యంలో పట్టణంలోని గాంధీనగర్‌లోని ప్రాధమిక పాఠశాల విద్యార్దులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం యువజన కాంగ్రేస్ నేషనల్ కోఆర్డీనేటర్ యం.కృష్ణంరాజుఅధ్వర్యంలో విద్యార్దులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,కాంగ్రేస్ మండలపార్టీ అద్యక్షులు నందారంప్రశాంత్,వైస్‌ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి తదితరులు విద్యార్దులతో కలిసికేక్‌కట్‌చేసిపంచిపెట్టారుకాంగ్రేస్‌నాయకులు వెంకటయ్య గౌడ్, గోపాల్‌రెడ్డి, మోహన్, జూనియర్‌కృష్ణంరాజు, జి. రాము, భాస్కర్, అశ్వర్ పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరుకుగా ఉన్న చెట్ల తొలగింపు



**తలకొండపల్లి జూన్ 19, ప్రభాతవార్త.:** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ నుంచి చంద్ర ధన వెళ్లే రోడ్డు మార్గంలో మురికి కంప చెట్లు ఏపుగాపెరిగి ప్రయాణకు తీవ్ర ఇబ్బందులకు గురై రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారాయి. దీంతో ఆ రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటేనే ప్రయాణికులు భయపడవలసిన ఆవశ్యకత నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, రాంపూర్ రెడ్డి సేవాసమితి గ్రామ కమిటీ అధ్యక్షులు మిద్దెల చిన్నా హరి మోహన్ రెడ్డి లు స్పందించి. బుధవారం నాడు జెసిపి సహాయంతో రోడ్డు మార్గానికి ఇరుకున ఉన్న చెట్లను తొలగింప చేశారు. సుమారు 20వేల రూపాయలు సొంత డబ్బులతో ఖర్చు చేసి రోడ్డుకు ఇరువైపున గల ముల్లకంచలు పిచ్చి మొక్కలను తొలగింప చేశారు. దీంతో రాకపోవులకు ప్రయాణకులకు ఉన్న ఇబ్బందులను తొలగించినట్లు అయిందని పలువురు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

# దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీదే



క్యాంపు కార్యాలయంలో కెక్ కట్ చేసిన చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య

## చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య వెల్లడి

**చేవెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త :** దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసినఘనత రాహుల్‌గాంధీదేనని,దేశం కోసం నానమ్మని పోగోట్టుకున్నాడని, దేశం కోసం తన తండ్రిని త్యాగం చేసిని మహా నాయకుడు రాహుల్ గాంధీఅని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య అన్నారు.గురువారం చేవెళ్ల ఏమ్మేల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్‌కట్‌చేసి ఘనంగాజన్మదినోత్సవంను జరుపుకున్నారు. అనంతరం చేవెళ్ల మోడల్ పాఠశాల, కాలేజీలో ప్రభిత కనబరిచి విద్యార్దులకు నగదును అందజేశారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ తండ్రి చూపిన మార్గంలో నడుచుకుంటు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాహుల్ గాంధీ మునుముందు దేశంలో అత్యున్నత పదవిని చేపట్టడం ఖాయమన్నారు.ప్రజల మీద ప్రమతో మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసు ఆయన సోంతమన్నారు. రాజుగా పుట్టి కూడా తన వారసత్వాన్ని త్యాగం చేసి ప్రజల్లో ఒకడిగా ప్రజల కోసం బతుకుతున్న ప్రజా రాజకుమారుడన్నారు.రానున్న ఎన్నికల్లో దేశంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం వస్తుందని, రాహుల్ గాంది ప్రదాని కావడం ఖాయమన్నారు.

చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి విద్యార్ది విద్యనభ్యసించేందుకు తన వంతు సహాయంచేస్తామని,ప్రతి విద్యార్ది చదువుకు ఆర్ధికంగా అదుకుంటామన్నారు. విద్యపరంగా వసతులను కల్పించేందుకు ఎన్ని నిధులైన మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్ఆర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్‌గోనే ప్రతాప్‌రెడ్డి,మాజీ ఎంపిసిటిలు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, గుండాల రాములు, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి,పడాల ప్రభాకర్, గోపాల్‌రెడ్డి,కాంగ్రేస్ పార్టీ మున్సిపల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి,ఆగిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,పడాల రాములు, నరేందర్,మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేష్ యాదవ్, మదుసూదన్‌రెడ్డి ,జనార్దన్ తదితరులు పాల్గోన్నారు.

### మోదీ పాలనకు 11 ఏళ్లు..

## వికసిత్ భారత్ సంకల్పసభ



**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్రమోడీ పాలనలో ప్రజలకు అవినీతి రహిత సుపరిపాలన అందుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు–మాజీఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో గురువారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పసభలో భాగంగా 11 సంవత్సరాల నరేంద్రమోడీ సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అంబేద్కర్‌నగర్ పోచమ్మ దేవాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. వికసిత్‌భారత్ లక్ష్యంతో ప్రధాని మోడీ పనిచేస్తున్న తీరు ప్రపంచానే ఆదర్శనీయమని 60 ఏళ్లలో చేయలేని అభివృద్ధి పనులు 11 ఏళ్లలో చేసి చూపిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పీఎం గరీబ్‌కళ్యాణ్ అన్నయోజన, పీఎం అవాజ్‌యోజన, హర్‌ఘర్‌జల్‌యోజన, పీఎం సురక్ష భీమా యోజన, పీఎం స్వనిధి యోజన, పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి, పీఎం ఫసల్‌భీమా యోజన కిసాన్ క్రెడిట్ కార్డు తదితర పథకాలతో ప్రజలకు ప్రయోజనం కల్గుతుందని వివరించారు. మున్సిపల్ మాజీ అధ్యక్షులు విప్పర్ల మనుమాన్, మున్సిపల్ ఉపాధ్యక్షులు పొల్గురం మహేందర్, పడిగెం వీరేశం, ప్రధాన కార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక,నాయకులుపల్లె మధుసూధన్‌గౌడ్, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, చుక్కలరాంచందర్,అనిల్‌గౌడ్, శ్రీనివాసరావు, మధుసూధన్‌రెడ్డి, సురేంద్ర, పల్లెఅంజనేయులు,అభిమన్యు,కిరణ్,మహిళా మోర్చ నాయకురాలు మాధవి,కవిత, బూత్ అధ్యక్షురాలు మమతశర్మ, పుష్ప పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలి

**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలని ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షులు చింతల అనిల్ డిమాండ్ చేశారు. ఆర్‌టీసీ బస్సు చార్జీల పెంపును నిరసిస్తూ ఘట్‌కేసర్‌లో ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో కొద్దిసేపు రస్తారోకో చేసి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనిల్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే దురుద్దేశ్యంతో ప్రభుత్వం విద్యార్థులపై భారం మోపుతున్నాయన్నారు. సగటు విద్యార్థిపై రూ.230లు ఉన్న పాస్ ధరలను గత బీఆర్ఎస్ సర్కార్ రూ.500లు చేయగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.600లకు పెంచి పేద విద్యార్థులపై భారం వేయడం తగదన్నారు. ఆర్టీసీ బస్‌పాస్ ధరను రూ.150 కి తగ్గించి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా బస్సు సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టీసీ నష్టాలను భరించాల్సి వస్తుందని విద్యార్థుల బస్ పాస్‌లనె పెంచడం సరికాదని, తక్కువ ధరలకు సబ్సీడీ పాస్‌లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నీరజ్, మండల నాయకులు యశ్వంత్, శివ, శ్రీరామ్, భాను, ప్రశాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి జూన్ 19 ప్రభాతవార్త,** తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ,లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాహుల్ గాంధీ భావి భారత ప్రధాని అని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రమేష్ యాదవ్, యాదయ్య, రాములు, మార్కెట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, నాయకులు బోళ్ళ యాదగిరి, రాజేందర్ నాయక్, చిన్నహరి మోహన్‌రెడ్డినరసింహ పాండు రాజు తదితరులున్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదినం

**ఘట్‌కేసర్,జూన్19, ప్రభాతవార్త:** దేశ ప్రజల ప్రయోజనాల కోసం రాహుల్‌గాంధీనిరంతరం కృషిచేస్తున్నారని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలోని వాసవీటవర్స్ఆవరణలో కాంగ్రెస్ జెండా వద్ద గురువారం లోకసభవిపక్షనేత రాహుల్‌గాంధీ పుట్టినరోజును నిర్వహించారు .ఈసందర్భంగా ముత్యాలు యాదవ్ కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు తినిపించారు. గడ్డిఅన్నారం మార్కెట్ డైరక్టర్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్‌అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కె.నర్సింగ్‌రావు, ఎం.ఎ. రహమాన్,ఫారూఖ్, కవాడి మాధవరెడ్డి, బొక్క సత్తిరెడ్డి, జంగయ్య, వెంకటేశ్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొనా న్నరు.

**...ఘణాపూర్‌లో...**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీజన్మదిన వేడుకలు నిర్వహించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ విచ్చేసి కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ సమగ్రత, అభివృద్ధికోసం అన్నిత్యాగాలు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు నానవత్ సురేశ్‌నాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీనాయక్, నాయకులు తాటికొండ మల్లేశ్‌గౌడ్, వేముల వెంకటేశ్‌గౌడ్, వేముల మణిశరణ్‌గౌడ్, తనుష్‌గౌడ్, శరత్‌గౌడ్, వంశీగౌడ్, దినేష్ ు పాల్గొన్నారు.

# నైపుణ్యతను పెంచుకుంటే అవకాశాలు

**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:** సిడీసీ ద్వారా విద్యార్థులకు కార్పొరేట్ సంబంధాలు ఏర్పడే అవకాశం ఉందని చేర్యాల్ మాజీ ఎమ్మెల్యే–కేపీఆర్ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో క్యారీర్ డవలప్‌మెంట్ సెంటర్ (క్యాంపస్ కొర్పొరేట్ కనెక్ట్)ను ప్రారంభించారు. కేపీఆర్‌తో పాటు మ్ఫహసిస్ ఇండియా క్యాంపస్ హెడ్–ఎండీ జోసువడేవిడ్ విచ్చేసి రిబ్బన్ కత్తిరించి సెంటర్‌ను ప్రారంభించారు. సీడీసీ ద్వారా విద్యార్థులకు పరిశ్రమల్లో నేరుగా సంబంధాలు ఏర్పడే అవకాశం, ఉద్యోగ మేళాలు, స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఇంటర్న్‌షిప్, క్యాంపస్ ప్లేస్‌మెంట్ వంటి అనేక అవకాశాలుఅందుబాటులోకిరానున్నాయనివారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, స్ట్రాటజీ డైరక్టర్ కొమ్మూరి దివ్యరెడ్డి, డైరక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనాధ్ కశ్యప్, కార్పొరేట్ సంబంధాల విభాగాధిపతి అనీష్ కె.శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.




# పత్తి పంట సాగు విధానంపై రైతులకు అవగాహన

**కొడంగల్ జూన్ 19ప్రభాతవార్త:** పత్తివిత్తే ప్రారంభ దశలో రైతులు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వ్యవసాయశాఖ ఏఓ తులసి,ఏఈఓ శ్రీపతిరెడ్డిలు రైతులకు అవగాహన కల్పించారు.గురువారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో రైతులు పత్తి విత్తనాలు విత్తే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపైవివరించారు. విత్తనాలుఎంపికచేసి సమయంలో ప్రభుత్వం దృవీకరించిన నాణ్యమైన,అధికదిగుబడి ఇచ్చే,తెగుళ్ళు,పురుగులకు నిరోధకత కలిగిన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని అన్నారు.బీ2 పత్తి విత్తనాలను ప్రాంతానికి అనుగుణంగా ఎంచోవాలని తెలిపారు.అలతాగే విత్తన శుద్ధి సమయంలో విత్తనాలు ఫంగీసైడ్‌తో శుభ్రపరచాలని.తొలి దశలో పురుగుల నుంచి రక్షణ కోసం థయమెథోక్సేన్ 5 గ్రాములు విత్తనంతో కలుపాలన్నారు.రసాయనచికిత్స అనంతరం 24 గంటల తర్వాత బైవఎరువులతో శుద్ధి చేసుకోవాలన్నారు.కాగా మట్టిని సిద్ధం చేయడంలో పొలాన్ని బాగా దున్ని మెత్తగా చేయాలని,నీటి నిల్వ లేకుండా జల నిష్క్రమణ సదుపాయం ఉండేలా చూడాలని చెప్పారు.

మట్టిలోతేమసరిపడగాఉండాలని,పత్తివిత్తనాలు తడి మట్టిలో పాడవు తాయనితెలిపారు.పత్తి విత్తేసమయంలో జూన్‌రెండవ వారంలోవిత్తడం ఉత్తమమని అలస్యం అయిన విత్తడానికి మొకలలు సరిగా రావని,అలాగే దిగుబడి తగ్గే ప్రమాదం ఉంటుందన్నారు.విత్తన పరిమాణం,అంతరాలపై రైతులకు వివరిస్తు బీటీ కాటన్‌కు సుమారు 450=600 గ్రాములు ఎకరాకు విత్తనాలు అవసరమన్నారు.వరుసల మద్య 120 సెం,మీ ఖాళీ ఉంచాలని విత్తేలోతు 2,3 సెం.మీకు మించి ఉండకూడదన్నారు.మొలకల పర్యవేక్షణలో భాగంగా విత్తన తర్వాత 5=7 రోజులలో మొలకలు వచ్చాయా లేదా చేసి ఖాళీలను గుర్తించి అవసరమైతే పునఃవిత్తనాన్ని చేయాలన్నారు.కలుపు నియంత్రణలో పెండిమెథాలిన్ మందును విత్తిన వెంటనే పిచికారీ చేయాలని



పంటసాగు విధానంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

సూచించారు.15=20 రోజుల అనంతరం మొదటి కలుపు నివారణ కోసం తడి దున్ని చేయాలని తెలిపారు.ప్రారంభ దశలోనే పురుగులు,తెగుళ్ళపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మొలకల దశలో జాసిడ్,థ్రిప్స్ ,చిములు వంటి శుత్రుపురుగులపై దృష్టి పెట్టాలన్నారు.ఎల్లో స్టికీ ట్రాప్‌లు వాడి నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు.నీటి నిర్వహణలో భాగంగా మొలకల దశలో మట్టి తేమ నిలుపుకోవడం ముఖ్యమన్నారు.అధిక వర్షాలు ఉంటే నీటి పారుదల సక్రమంగా ఉండేలా చూడాలని,ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా పత్తి పంట మంచి దిగుబడికి దారి తీస్తుందన్నారు. అనంతరంపంచాయతీకార్యదర్శిరాజశేఖర్,అనందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, టీ.సాయిలు రైతులతో కలిసి గ్రామ పరిధిలోని లక్ష్మీకాంత్‌రెడ్డి పత్తి పంటను పరిశీలించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



నోటుపుస్తకాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్

**ఘట్‌కేసర్ రూరల్,జూన్ 19, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యలోరాణించి ఉత్తములుగా ఎదగాలని ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడువినోద్‌అన్నారు.మండలంలోని చౌదరిగూడ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులంతా పేదవారేనని వారికి అండగా ఉండాల్సి న ఆవశ్యకత మన అందరిపై ఉందని అన్నారు. కాంగ్రెస్ సినీయర్ నాయకుడు మేడ్చల్ మల్కాజ్‌గిరి ఇంఛార్జ్ ఏలిమినేటి సురేశ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, ప్రధాన కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ పాలడుగు అమరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ మాజీ అధ్యక్షులు పల్లె బాబురావు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బొలెరో వాహనం బోల్తా



**కడ్తాల్, జూన్ 19, ప్రభాత వార్త :** విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఓ బులెరా వాహనం బోల్తా పడిన ఘటన కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గేటు వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం..అగపల్లి నుంచి నాగర్ కర్నూల్ కు దాన లోడుతో వెళుతున్న బులెరా వాహనం కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గేటు వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బులెరా వాహనం డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాలేదు. విద్యుత్ తీగలు నేలపై పడడంతో అక్కడ ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని కడ్తాల్ పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

## పార్టీ బలోపేతానికి ముందుకు రావాలి

**దోమ.జూన్ 19 ప్రభాతవార్త.** భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందుకు రావాలనిబారతీయ జనతాపార్టీ రాష్ట్ర క్రియాశీల సభ్యులు శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భముగ ఆయనమాట్లాడుతూ తెలంగాణాలో బారతీయ జనతాపార్టీ అదికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాపనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడు గుర్తిస్తుందని అన్నారు.గ్రామాలల్లో,మండలాల్లో ప్రజలకుబారతీయజనతాపార్టీచేపట్టిన అబివృద్ధి కార్యక్రమాలు,ప్రదానమంత్రి ,నరేంద్రమోడి దేశంకోసం చేస్తున్న పనులను కార్యకర్తలు ప్రజలకు వివరించాలనికోరారు. దేశరక్షణకోసం నరేంద్రమోడి సహసోపితమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అందుకు ప్రజలు కూడ బారతీయ జనతాపార్టీవైపుమొగ్గు చూపుతున్నారని అన్నారు.ఈ సందర్భముగ పార్టీలో చురకుగా పనిచేస్తున్నందున పార్టీ గుర్తించి గురవారం నాడు రాష్ట్ర క్రియాశీల సభ్యులుగా నియమించినట్లు శరత్‌కుమార్‌రెడ్డిఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ బిల్డింగ్ కు సొంత నిధులతో మరమ్మతులు చేపడతాం



**తలకొండపల్లి జూన్ 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చేరుకొని స్లాబు పేచ్చులు ఊడి పడుతుండడంతో అంగన్వాడిలో చదువుతున్న చిన్నారి పిల్లలు ఆందోళనకు గురయ్యారు. దీంతో అంగన్వాడి టీచర్ పోచారం అరుణమ్మ శిథిలావస్థ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ పెరుమళ్ళ లలిత జోతయ్యకు తెలియజేశారు. వెంటనే అంగన్వాడి భవనం వద్దకు సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ తో కలిసి వెళ్లి పెచ్చులు ఊడి పడుతున్న అంగన్వాడి భవనాన్ని పరిశీలించారు. ఈ భవనం శిథిలావస్థకు చేరుకుందని ఈ అంగన్వాడి భవనం స్లాపు నిర్మాణాన్ని తాము సొంత ఖర్చులతో భరించి విద్యార్థులకు సౌకర్యం కల్పించనున్నట్లు అంగన్వాడి టీచర్ కు హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనానికి మరమ్మతులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టి చిన్నారి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని లలిత జోతయ్య, కటికల శేఖర్ తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చిన ఆవాంఛ నరసింహారెడ్డి



**తలకొండపల్లి జూన్19,ప్రభాతవార్త,** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని,1,2,3 వార్డు కాలనీలలో ప్రజలకు అందుబాటులో ఉన్న బోరు మోటారు,చాటర్ డబ్బా కాలిపోయి త్రాగునీటి సమస్య నెలకొన్నది.ఇట్టి విషయాన్ని కాలనీవాసులు పోతుగంటి గణేష్ కాంగ్రెస్ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి కి తెలియజేయడంతో వెంటనే స్పందించి..తన సొంత డబ్బులు రూ,5 వేలు ఖర్చు చేసి బోరు మోటర్ రిపేరు చేయడంతో పాటు కొత్త షాటరు డబ్బాను అందించారు.దీంతో కాలనీవాసులు నెల రోజులుగా త్రాగునీటి ఇబ్బంది కొరత తీరింది..కాలనీ వాసుల నీటి కొరతను మంచి మనసుతో సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,ని కాలనీ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీనాయకులు,బోల యాదగిరి,పోతుగంటి గణేష్, పోసారంగిరిరెడ్డి,నాయకులకృష్ణ,నూకంశేఖర్, పోతుగంటి సురేష్,పోతుగంటి మహేష్,రమేష్, బాలకృష్ణయ్య, నరసింహ, మల్లేష్,పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా డే ను విజయవంతం చేయాలి

**-మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజాహరినాథ్**



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న మున్సిపల్ అధ్యక్షురాలు శైలజాహరినాథ్

**మేడ్చల్, జూన్ 19, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ యోగా దేకార్యక్రమాలను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ పిలుపునిచ్చారు. మేడ్చల్ పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు నగరంలోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కౌంట్ డౌన్ ఈవెంట్లో మేడ్చల్ మున్సిపాలిటీ నుండి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మేడ్చల్‌లోని కెఎల్ఆర్ వెంచర్‌లోగల శ్రీగార్డెన్‌లో అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని బిజెపి మేడ్చల్ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఈకార్యక్రమానికి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్, నాయకులు రాఘవ రెడ్డి, బండి విష్ణుగౌడ్, బొజ్జ వంశీరెడ్డి, మహేష్ గౌలికర్ పాల్గొన్నారు.

## రోడ్డు బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు

**-సమీక్షలో ఆర్‌డిఓ, మాజీ ప్రజాప్రతినిధులు**



సమావేశంలో పాల్గొన్న ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పట్టణంలో రైల్వేవంతెన, రోడ్డు విస్తరణకు సంబంధించి బాధితులకు తగిన నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చంద్రశేఖర్ చాంబర్‌లో గురువారం రోడ్డు వెడల్పుపై ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్‌ఓబికి సంబంధించి 11మంది బాధితులు ఇంకా పరిహారం పొందలేదని, వారితో చర్చించి న్యాయంచేస్తే రోడ్డువెడల్పు పనులకు ఆటంకం ఉండదని మాజీ ప్రజాప్రతినిధులు తెలిపారు. హెచ్ఆర్‌డిసిఎల్ ద్వారా విడుదలచేసిన రూ.30కోట్లతో చేపడుతున్న యంనంపేట్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి వంతెన వరకు రోడ్డు వెడల్పు పనులకు సహకరించాలని కోరారు. 100 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు ఇరువైపులా 50 అడుగుల మేర మార్కింగ్ చేశారని భూసేకరణ ప్రక్రియ పూర్తయితే కట్టడాలను కూల్చివేస్తారని పేర్కొన్నారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, తహసీల్దార్ డిఎస్. విజయలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ రాజేందర్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, హెచ్ఆర్‌డిసిఎల్ ఈఈ, డిఈ, ఆర్అండ్‌బి ఈఈ, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కీసరగుట్ట డైరెక్టర్ సామల అమరేందర్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమావేశంలో కాంగ్రెస్ నేతలపై బిజెపి విమర్శ



మున్సిపల్ కార్యాలయంలో నాయకుల వాగ్వివాదం జరుగుతున్న దృశ్యం

**ఘట్‌కేసర్, జూన్ 19, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో గురువారం జరిగిన సమావేశంలో అధికార పార్టీ నాయకులు పాల్గొనడంపై మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి వ్యతిరేకించారు. రైల్వేవంతెన పనులు, భూబాధితులకు నష్ట పరిహారం చెల్లింపు, రోడ్డు వెడల్పుపై కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఓ, కమిషనర్ రాకముందే కాంగ్రెస్‌నేతలు వచ్చి చాంబర్‌లో కుర్చొని మాట్లాడు తుండటంతో బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి వచ్చి ఏ అధికారంతో వచ్చి కుర్చీలలో కూర్చున్నారని వారిని ప్రశ్నించారు. మాజీ ప్రజాప్రతినిధులకు పదవులు లేకున్నా అధికారపార్టీ నేతలు కమిషనర్ కుర్చీ పక్కన కూర్చోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఉద్దేశించి మహిపాల్‌రెడ్డి చేసిన ఆరోపణలతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో ఇరువురికి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి గందరగోళం ఏర్పడింది. దుర్భాషలాడుతూ పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. అధికారుల సమాచారం మేరకు పోలీసులు చేరుకొని ఇరువురిని శాంతింపజేశారు. జడ్పిమాజీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, కాంగ్రెస్ నేతలు మహేశ్‌గౌడ్, అమరేందర్, ముత్యాలుయాదవ్‌లు మహిపాల్‌రెడ్డితో వాదించారు. అభివృద్ధి కోసం చర్చించడానికివస్తే మహిపాల్‌రెడ్డి అనవసర రాజకీయాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఆర్‌డిఓ సమావేశానికి ముందే కార్యాలయంలో గొడవ జరగడం సర్వత్రా చర్చనీయంగా మారింది.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 19, ప్రభాతవార్త:**
పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం, మానవ హననం నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా గురువారం సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నుండి న్యూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జయ రాజు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం నశించాలన్నారు. ప్రపంచ పటం నుండి పాలస్తీనా దేశాన్ని తొలగించాలనే కుట్రతో ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని తెలిపారు. పిల్లలు, మహిళలతో సహ వేలాది మందిని బలి తీసుకుంటుందన్నారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, శరణార్థుల శిబి రాలు వేటినీ వదలడంలేదని, బాంబుల వర్షం కురిపిస్తోందన్నారు. ఈ మారణ హోమాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ చట్టాలను ఒప్పందాలను ఉల్లంఘిస్తూ తన ఇష్టం వచ్చినట్లుగా ఇరాన్ ఇజ్రాయిల్ పై దాడులు చేస్తుందని వాటిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో దేశాలన్నీ ఈ దాడులను ఖండించాలని, ప్రపంచ శాంతిని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, రేవంత్ కుమార్, కృష్ణ నాయకులు అశోక్, బాలరాజు, శ్రీనివాస్, మహేశ్, రాజేష్, అర్జున్, అలీ, దత్తు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా సిపిఐని మరింత బలోపేతం చేస్తాం

**-సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి**
**-మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ పిలుపు**



సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ జిల్లా విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం, పాల్గొన్న నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా సిపిఐని మరింత బలోపేతం చేస్తామని, సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభలు మేడ్చల్‌జిల్లాలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయటానికి సిపిఐశ్రేణులు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ పిలుపు నిచ్చారు. గురువారం మేడ్చల్ జిల్లా విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా సిపిఐ నూతన కార్యదర్శి ఉమామహేశ్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకోసారి సిపిఐ మహాసభలను నిర్వహించుకోవటం జరుగుతుంద న్నారు. గత మూడేళ్లలో సిపిఐ పలు పోరాటాలు చేసిందని, ప్రజావసరాల కోసం పాటుపడిందని అన్నారు. రానున్నరోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి పోరాటరూపాలను నిర్మించుకుంటామని, అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం నాయకత్వం తీసుకోవాల్సిన కార్యక్రమాలను చర్చించుకుంటామని, నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామన్నారు. గత నెల 25న జిల్లా సిపిఐ మహాసభలలో 15మంది జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులతో జిల్లా సిపిఐ నూతన కార్యదర్శిగా ఉమామహేశ్‌ను ఎన్నుకోవటం జరిగింది. సిపిఐ రాష్ట్ర మహాసభలు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు వెయ్యిమంది సిపిఐ ప్రతినిధులు పాల్గొం టారని అన్నారు. ఈ మహాసభల్లో విద్య, వైద్యం, ఉపాధి, నిరుద్యోగం, యువత, కార్మిక, భూసమస్యలు వంటి పలురంగాలపై చర్చించటం జరుగు తుందన్నారు. జిల్లాలో 15మండలాలు ఉన్నప్పటికీ కేవలం నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మాత్రమే ఉన్నాయని, జిల్లాలో సుమారు 15లక్షల మంది డిగ్రీ విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు శంకర్, సత్యప్రసాద్, వి.శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు సల్మాన్‌బేగ్, రాములుగౌడ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ..సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

**మేడ్చల్, జూన్ 19, ప్రభాతవార్త:**
మేడ్చల్ మున్సిపల్ పరిధి 4వ వార్డు కిష్టాపూర్‌లోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో రూ. 37.50 లక్షల సి అండ్ ఐజిఆర్ఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యుడు రెడ్డంగారి నవీన్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వేముల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంట యాదయ్య, ప్రభు, తొంట సుధాకర్, కాలనీవాసులు జనార్దన్‌రెడ్డి, సుధాకర్ చారి, కమలాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గంగయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, హనుమంత రెడ్డి, సత్యనారాయణ, మల్లారెడ్డి, వేముల రంజిత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమిపూజ



గ్రామపంచాయతీ భవననిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

**కొడంగల్, జూన్ 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాగారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజచేశారు. గురువారం కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, ఎఎంసి చైర్మన్ అంబయ్యగౌడ్, వైస్‌ప్రెసిడెంట్ ఆనంద్‌రెడ్డి, మాజీసర్పంచ్ బసంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమిపూజచేశారు. అనంతరం ఇంది రమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ధృవపత్రాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమపథకాలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. మంజూరైన లబ్దిదారులు త్వరితగతిన ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలపరిధిలోని హుస్నాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ళ మంజూరుపత్రాలను కాంగ్రెస్ నాయకులు టి.భీమయ్య తదితరులు లబ్దిదారులకు అందజేశారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ

**నర్సాపూర్ జూన్ 19, ప్రభాతవార్త:**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సిఐ జాన్‌రెడ్డి అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్లో ఎస్సైలె బి లింగంతో కలిసి సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించేందుకుగాను పోస్టర్లను ఆవిష్కరించామన్నారు. పోస్టర్లను నర్సాపూర్ పట్టణంలోని కోర్టు, ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద, నర్సాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్‌కాల్స్ వస్తే ఎత్తకూడదని సూచించారు. అలాగా ఏదైనా లింకు వస్తే పట్టించుకోవద్దని తెలిపారు. సైబర్ నేరాలు ఊబిలో ప్రజలు పడకూడదని ఉద్దేశంతో సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు సైబర్ నేరాలకు బలి కావద్దని సిఐ జాన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హరితవనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



హరితవనంలో మొక్కలునాటుతున్న సిడిఎంఎ అసిస్టెంట్‌డైరెక్టర్ జ్యోత్స్న

**కీసర, జూన్ 19, ప్రభాతవార్త:**
హరితవనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిడిఎంఎ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీపరిధిలోని పలు అభివృద్ధిపనులను ప్రారంభించారు. 3వ వార్డులోని పార్కులో బ్లాక్ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రణ ఎబిసి కెన్నెల్ సందర్శించి వాటికి పిల్లలుకనకుండా ఆపరేషన్ చేయాలన్నారు. కంపోస్టు తయారీ కేంద్రాన్ని సందర్శించి అందులోనుండి వేస్ట్ వాటర్ పోవడానికి కాలువలుగా చేయాలని డిఈకి సూచించారు. అనంతరం మహిళాసమైఖ్య సంఘాల సమైక్యతలతో సమావేశమై మాట్లాడుతూ మహిళా సంఘాల పేర్ల అడ్రస్సులు ఫోన్ నంబర్లు పెట్టాలని సూచించారు. వస్తువులకు వాటి ప్రాముఖ్యత గురించి ప్రచారం చేసి వస్తువుల అమ్మకాలపై ప్రాధాన్యత చూపెట్టాలని గ్రూపుసంఘాలకు సూచించారు. అదేవిధంగా మహిళాసమాఖ్య సర్ఫ్, వారు చేసినటువంటి వంటలను చూసి ప్రాజెక్టు డైరెక్టర్ చాలా సంతోషం వ్యక్తంచేశారు. అదేవిధంగా మురికి కాలువలో రీసెల్లింగ్ వాటర్‌ను సందర్శించి రేలింగు, మెస్సు, ఫెన్సింగ్ చేయాలని కోరారు. కమిషన్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఇది రోడ్ వైడెనింగ్‌లో పోతుందని అందులో భాగంగానే మెష్ తీసేసినామని చెప్పారు. అదేవిధంగా వర్తక వ్యాపార లైసెన్సులను సందర్శించారు. ప్రభుత్వ స్కూల్‌ను సందర్శించి న్యూరల్ పెయింటింగ్‌ను చూసి సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మేనేజర్ సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా కమిటీ రద్దు



ప్రింట్‌మీడియా కమిటీసమావేశంలో పాల్గొన్న కమిటీసభ్యుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 19, ప్రభాతవార్త:**
శామీర్‌పేట ఉమ్మడి మండల ప్రింట్ మీడియా కమిటీ రద్దు అయింది. గురువారం శామీర్‌పేటలో ఉమ్మడి మండల ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షులు ఆర్.భూపాల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఉమ్మడి మండల ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షులు ఆర్.భూపాల్,ప్రధాన కార్యదర్శి ఎస్.పవన్‌కుమార్, ఉపాధ్యక్షులు బి.ప్రభాకర్‌యాదవ్, కోశాధికారి కె.రవి,కార్యవర్గ సభ్యులు బి.శ్రీకాంత్, ఎస్.వెంకట్‌రెడ్డిలతో ఉన్న కమిటీని రద్దు చేశారు. నూతన కమిటీ ఏర్పాటు వరకు సీనియర్ పాత్రికేయులు దేశం కృష్ణగౌడ్ ఇంచార్జి అధ్యక్షులుగా కొనసాగుతారని సీనియర్ పాత్రికేయులు నర్సింహ్మారావు, గిరిప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆ తరువాత ఉమ్మడి మండల ప్రింట్ మీడియా కమిటీ పదవీకాలం ముగిసినందున అధ్యక్షులు ఆర్.భూపాల్, ఎస్.పవన్‌కుమార్‌తో పాటు కమిటీ కార్యవర్గం పదవీ కాలం ముగియటంతో వారి పదవులకు రాజీనామా చేయటం జరిగిందన్నారు. ఈ నెల 23న ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రింట్ మీడియా కమిటీ ఎన్నికల నిర్వహించటానికి సమావేశంలో నిర్ణయించటం జరిగినట్లు వారు పేర్కొన్నారు. ఈ కమిటీ రద్దు అయినట్లు, ఈ నెల 23న ఎన్నిక నిర్వహిస్తున్నందున సభ్యులు అందరు పాల్గొనాలని సమావేశంలో నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆల్లీ దేవేవందర్**



మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆల్లీ దేవేవందర్

**చేవేళ్ల, జూన్ 19, ప్రభాతవార్త:**
చేవేళ్ల మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆల్లీ దేవేవందర్ డిమాండ్‌చేశారు. గురువారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అద్వర్యంలో చేవేళ్ల మున్సిపల్ కార్యాలయం సిబ్బంది సమస్యలు పరిష్కరిచాని మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆల్లీ దేవేవందర్ మాట్లాడుతూ మున్సిపల్ ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులను ఇవ్వలేదన్నారు. జిఒ నంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు 16600 వేతన ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, ప్రమాదబీమా కల్పించాలన్నారు. కార్మికులు విధుల సమయంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కార్మికులకు తరచు ప్రమాదాలు జరుగతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. జిఒ నంబర్ 60లో ఉందని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవేళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు మంజూగల ప్రభుదాస్, చేవేళ్ల పట్టణ కార్యదర్శి సిహెచ్ నరేష్, మున్సిపల్ నాయకులు దస్తగిరి, జనార్దన్ నరసింహ, భాస్కర్, మహమ్మద్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో రైతులకు రైతుభరోసా ఖాతాల్లో జమ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లాలో రైతుభరోసా పథకం కింద 4,624మంది రైతులకు 3.18కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయటం జరిగిందని మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పేర్కొన్నారు. గురువారం ఆమె పేర్కొంటూ రైతాంగంకు చేయూత నందించటానికి ఆర్థికంగా ఆదుకోవటానికి రైతభరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో రూపాయలు జమచేయటం జరుగుతుందన్నారు. విడతల వారీగ రైతుల ఖాతాల్లో రైతుభరోసా జమ చేయటం జరుగుతుందని ఆమె వివరించారు. వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించటానికి వ్యవసాయాన్ని పెంపొందించటానికి రైతుభరోసా ఉపయోగపడుతుందన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వ రైతుభరోసా నిధులు అందించంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు డిఎఒ చంద్రకళ పేర్కొన్నారు.

## మండల విద్యాధికారిని కలిసిన టియుటిఎఫ్ నాయకులు



ఎంఈఓను సన్మానిస్తున్న టియుటిఎఫ్ నాయకులు

**కీసర, జూన్ 19, ప్రభాతవార్త:**
మండలానికి నూతనంగా నియామకమైన విద్యాధికారి జమదగ్నిని గురువారం టియుటిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొమెంటోను అందించారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులకు ఉన్న వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యమ్రంలో జిల్లా అధ్యక్షులు పంబల్ల రాజు, మండలశాఖ అధ్యక్షులు శివక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు నర్సింగ్‌రావు, మోహన్‌బాబు, జిల్లా బాధ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం

**-చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా వెల్లడి**



దరఖాస్తులను స్వీకరిస్తున్న చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా, డిప్యూటీ తహసీల్దార్ రాజేశేఖర్

**చేవెళ్ల, జూన్ 19, ప్రభాతవార్త:**
భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సమస్సులను నిర్వహిస్తుందని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా వెల్లడించారు. గురువారం చేవెళ్ళ మండలం ఈర్లపల్లి, రావులపల్లి, నాంచేరు, నవులాయపల్లి గ్రామాలల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టంను సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు తగుచర్యలు తీసుకుంటున్నామ న్నారు. రెవెన్యూ సమస్యలను వెంటవెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి తప్పిదాలుజరిగినా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పెండింగ్ పనులను సకాలంలో చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ రాజేశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్, రెవెన్యూసిబ్బంది హరిష్, దుర్గేష్, భాగ్య, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరుణించని వరుణుడు... ఆగమౌతున్న రైతన్న

**ఝరాసంగం, జూన్ 19, ప్రభాతవార్త:** పంటల దిగుబడికి రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తున్నా వరుణుడు కరుణించకపోతుండంతో అన్నదాతల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని చెప్పడం అతిశయోక్తి కాదు. అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులతో ప్రతిసారి రైతులు ఆగమైపో తున్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో అధిక మంది రైతులు వర్షాధార పంటల సాగుపైనే ఆధారపడి ఉన్నారు. వేసవి కాలంలో దుక్కులు చేసుకుందామంటే అకాల వర్షాలు పడటంతో రైతులు భూములను సక్రమంగా దుక్కులు చేసుకోలేకపోయారు. ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడంతో విత్తనాలు విత్తుకుందామంటే చిరు జల్లులు కరువవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. పలు గ్రామాల్లో విత్తనాలు విత్తుకున్న రైతులు మేఘాల వైపు ఎప్పుడు వర్షం కురుస్తుందా అని ఆకాశం వైపు ఆశగా కనురెప్పలాడ్చకుండా ఎదురుచూస్తూ ఉన్నారు. మేఘాలు కమ్ముకున్నా వర్షాలు పడకపోవడంతో రైతులు నిరాశగా ఇండ్లకు చేరుకుంటున్నారు. సకాలంలో వర్షాలు కురువాలని రైతులు గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు చేసుకుంటున్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**సదాశివపేట, జూన్ 19, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని వెంకటపూర్ వెంకటేశ్వర మందర్ కమిటీ అధ్యక్షుడు శత్రఘ్ను అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఉన్నతమైన విద్యను పొందాలన్నారు. మంచి పౌరులుగా దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు నిజాంపూర్ అశోక్, కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి శరత్‌చంద్ర, సహాయ కార్యదర్శి పురం రజని, పాఠశాల ప్రధానాచార్యులు సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## సుతారిపల్లిలో యోగపై అవగాహన...

**రామాయంపేట, జూన్ 19, ప్రభాతవార్త:** ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగశిక్షణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామంలో గురువారం నాడు శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ దశాబ్ద కాలంగా యోగవిద్య అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాంతో అధిక లాభాలు : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, జూన్ 19,ప్రభాతవార్త:** ఆయిల్ ఫాం సాగుచేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలోని రైతు ఎడ్ల కిష్టయ్యకు చెందిన ఎకరన్నర పొలంలో అయిల్ ఫాం చెట్లను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయాలనే రైతులకు సబ్సిడి అందుతుందని, ఆయిల్‌ఫాం సాగుకు తక్కువ పెట్టుబడి అవసరమవుతుందని, ఇతర పంటలతో పోలీస్తే నికర లాభాలు ఎక్కువ అని అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీప్రవిణ్, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీసర్పంచి రాజిరెడ్డి, నాయకులు యాదవరావు, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ నాయక్,రాజాసింగ్, జీవన్ తదితరులున్నారు.

## కంగ్టిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

**కంగ్టి, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు భూమి పూజ నిర్వహించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కంగ్టి గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు ఎంపిఓ సుభాష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మనోజ్ పాటిల్, నాయకులు మహిపతి నాయక్, విజయ్‌కుమార్, దేవిదాస్, యాదయ్య, సిర్మనీ తదితరులు పాల్గొన్నారు.